మహిళ లకు సమాన అవకాశాలు కల్పించాలి

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ● అట్టహాసంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ● వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళా లోకం

ముషీరాబాద్, మార్చి 8. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్‌లో మహిళలను సన్మానించి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలపై వివక్ష చూపవద్దని, వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం ముందడుగు వేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు కే సురేందర్, అనూరాధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, మాధవ్, సత్యనారాయణ, మామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ముషీరాబాద్: మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

నారీ లోకం అన్ని రంగాల్లో దూసుకుపోతున్నది. స్త్రీ శక్తిని చాటుతూ వాడవాడలా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళ లను సత్కరించారు. పలుచోట్ల కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా మహిళ లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కవాడిగూడ: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ

కవాడిగూడ : మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో సేవలందిస్తున్న మహిళా డాక్టర్లు

మారేడ్‌పల్లి : కార్ఖానాలో పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత

బొల్లారం : తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో మహిళా సిబ్బందిని సత్కరించిన ట్రాఫిక్ సీఐ మధుబాబు తదితరులు

మహిళ లను ప్రోత్సహిస్తే సత్తా చాటుతారు..

● సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్

మహిళా సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్ : తగిన ప్రోత్సాహం లభిస్తే మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటుతారని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లోని తన నివాసంలో వివిధ మహిళా సంఘాలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పద్మారావుగౌడ్ సతీమణి స్వరూప గౌడ్‌ను వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

చిక్కడపల్లి: బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మిని సన్మానిస్తున్న అఖిల భారత గాండ్ల సంఘం నాయకులు

ముషీరాబాద్ : హరినగర్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వీ. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

అడ్డగుట్ట : తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ కవితతో మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తనయుడు, యువ నాయకుడు రామేశ్వర్‌గౌడ్, మహిళలు

బొల్లారం : కృష్ణానగర్ కట్ట మైసమ్మ బస్తీలో అంగన్‌వాడీ సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకుడు టీఎన్ శ్రీనివాస్ తదితరులు

చిక్కడపల్లి : గాంధీనగర్ మహిళా మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో..

బొల్లారం : కంటోన్మెంట్ రెండో వార్డులో వివిధ పోటీల్లో పాల్గొన్న మహిళలు, సీనియర్ నాయకుడు శ్యామ్‌సన్ రాజు

బన్సీలాల్‌పేట్ : బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన కార్పొరేటర్ హేమలత

చిక్కడపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళలు

బన్సీలాల్‌పేట్ : సికింద్రాబాద్ తాసీల్దార్ పాండునాయక్ సమక్షంలో మహిళా అధికారులను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

అడ్డగుట్ట : పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రామేశ్వర్‌గౌడ్

చిక్కడపల్లి : కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకురాలు ముఠా పద్మానరేశ్ తదితరులు

బేగంపేట్: బీఆర్ఎస్ మహిళా నాయకులను సన్మానిస్తున్న పార్టీ ఎన్‌బీటీ నగర్ పాటిగడ్డ అధ్యక్షుడు శేఖర్ ముదిరాజ్

బొల్లారం : బోయిన్పల్లి చిన్న తోకట్ట సంజీవయ్యనగర్ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ తినిపిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

అమీర్‌పేట్ : బల్కంపేటలోని ఎస్పీ మాణిక్ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్స్‌లో మాజీ కార్పొరేటర్ శేషుకుమారిని సన్మానిస్తున్న మహిళలు

బన్సీలాల్‌పేట్ : రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాధా రుక్మిణిని సన్మానిస్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

బన్సీలాల్‌పేట్ : భోలక్‌పూర్‌లోని అశోకా యువజన సంఘం హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, నాయకులు

అడ్డగుట్ట : కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

ఆరోగ్యకర జీవనానికి వ్యాయామం అవసరం

వ్యాయామశాలను ప్రారంభిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

బొల్లారం,మార్చి 8: కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్‌పల్లి నేతాజీనగర్ కడక్ పురబస్తీలో హనుమాన్ వ్యాయామశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాయామశాలను శనివారం బీఆర్ఎస్ సీనియర్‌నేత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యకర జీవనానికి ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలన్నారు. ధ్యానం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మధు, సుధాకర్, బాలకృష్ణ, నరేశ్, రాజు, మహేశ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

బొల్లారం, మార్చి 8: తిరుమలగిరి గాంధీనగర్ కమ్యూనిటీ హాల్లో మల్లారెడ్డి దవాఖానా వైద్య బృందం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారాసాని శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మోకాళ్ళ నొప్పులు, దగ్గు, జ్వరం, కళ్లు, బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం మహిళా వైద్య బృందం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రుక్మయ్య, పెర్మల్, చిన్నన్న, రాజారెడ్డి, ఉమేశ్, సురేశ్, మణి, సంపక్క. జయ, అర్చన, రాగిణి, పద్మావతి, లావణ్య, బస్తీ వాసులు పాల్గొన్నారు

మహిళ ల హక్కులను కాపాడటంలో మోదీ సర్కారు విఫలం

● ఆప్ తెలంగాణ కన్వీనర్ డాక్టర్ బిడ్డి సుధాకర్

ఆప్ కార్యాలయంలో మహిళా నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర కన్వీనర్ బిడ్డి సుధాకర్

కవాడిగూడ, మార్చి 8 : మహిళల హక్కులను కాపాడటంలో కేంద్రంలోని మోదీ సర్కారు విఫలమైందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ అన్నారు. మహిళలపై లైంగిక దాడుల కేసులు ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు బీజేపీలో ఎక్కువ మంది ఉన్నారని ఆరోపించారు. హైదరాబాద్ దోమలగూడలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ కేక్ కట్‌చేసి మహిళా నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళల భద్రత, రక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ పదే పదే పేర్కొనడం సిగ్గుచేటన్నారు. నేషనల్ క్రైంబ్యూరో రికార్డుల ప్రకారం గత 11 ఏళ్లలో మహిళలపై నేరాలు 18 శాతం పెరిగాయన్నారు. మహిళలపై హింసను అంతం చేయడానికి, సమాన హక్కులను పొందడానికి, లింగ సమానత్వం, సాధికారత సాధించడానికి మహిళా సంఘాలన్నీ ఏకమై ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు నర్సింగ్ యమునా గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల దేశంలో మహిళలు, బాలికలపై హింస పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సోలోమన్ రాజ్, మహిళా నాయకులు ఆపస సలీమ్, సుధారాని, సుధారాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి : సీఐ

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 8: విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజేందర్‌గౌడ్ తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లోని శ్రీ మేధా హైస్కూల్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్‌తో కలిసి సీఐ ఉచితంగా హెల్మెట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలలోనే విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సోమ శ్రీనివాస్, డైరెక్టర్ భీంరెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, ట్రాక్స్ సొసైటీ ప్రాజెక్టు హెడ్ రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

● పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ కార్యకర్తలకు పిలుపు

కవాడిగూడ : కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ముఠా జయసింహ

కవాడిగూడ, మార్చి 8 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యకర్తలు పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శెట్టి బలిజహాల్‌లో జరిగింది. పార్టీ డివిజన్ ఇన్‌చార్జీ దీన్‌దయాల్‌రెడ్డి పర్యవేక్షణలో డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఠా జయసింహ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బస్తీల్లో ప్రజల సమస్యలను బూత్‌స్థాయి నాయకులు ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సాయి కృష్ణ, చిత్రాలనగర్ శ్రీహరి, రాజశేఖర్‌గౌడ్, రవియాదవ్, దుర్గాస్వామి, ప్రవీణ్‌గౌడ్, సంతోష్, రమణ, మాధవి, విజయలక్ష్మి, రఫియాభాను, రూప, యశోద పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదిగిందని యువ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం శనివారం డివిజన్ ఇన్‌చార్జీ దీన్‌దయాల్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ముఠా జయసింహ మాట్లాడుతూ.. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నేతృత్వంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్, నాయకులు మహ్మద్‌అలీ, శంకర్‌గౌడ్, ఉమాకాంత్, ఆర్.శ్రీనివాస్, మునావర్‌చాంద్, రహీం, షరీఫ్, జబ్బార్, ప్రవీణ్, కల్యాన్, సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శంకర్రావుకు ఎంపీ ఈటల పరామర్శ

డాక్టర్ శంకర్రావుని పరామర్శిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

బొల్లారం, మార్చి 8: రోహిణి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ శంకర్రావు పేదలకు ఉచిత వైద్యం అందించి అనేకమంది ప్రాణాలు కాపాడారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. డాక్టర్ శంకర్రావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఈటల శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే తలసాని చొరవతో నాలాకు విముక్తి
గాయత్రీనగర్‌లో నాలా ఆక్రమణల తొలగింపు పనులు

గాయత్రీనగర్‌లో నాలా ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్, మార్చి 8 : వర్షం వస్తుందంటే చాలు.. అమీర్పేట్ గాయత్రీనగర్ కాల నీవాసులకు కంటి మీద కునుకు ఉండదు. ఇందుకు కారణం కాలనీలోని రెండు ఇళ్ల మధ్య నుంచి వెళ్తున్న వరదనీటి కాలువను ఓ వ్యక్తి ఆక్రమించుకోవడమే. దాంతో వరద నీరు కాలనీలోని రోడ్డు, ఇళ్లను ముంచెత్తుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గాయత్రీనగర్ బీఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి అప్పటి మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన తలసాని పలుమార్లు కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయి నివేదికను తెప్పించుకుని సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. నాటి పురపాలక మంత్రి కేటీఆర్ చొరవతో గ్రేటర్ పరిధిలో చేపడుతున్న స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రాజెక్ట్(ఎస్ఎన్‌డీపీ)లో భాగంగా ఈ నాలా ఆక్రమణ తొలగింపు పనులు చేపట్టారు. అయితే ప్రభుత్వం మారడంతో నాలా ఆక్రమణల తొలగింపు పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అధికారం లేకపోయినా బీఆర్ఎస్ నాయకుడు వినోద్‌కుమార్, మాజీ కార్పొరేటర్ శేషుకుమారితో కలిసి నాలా ఆక్రమణపై పోరాడారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని ఒత్తిడి పెంచడంతో అధికారులు ఎట్టకేలకు నాలా ఆక్రమణల తొలగింపు పనులను చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకుడు వినోద్‌కుమార్‌తో కలిసి నాలా ఆక్రమణల తొలగింపు పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషితోనే నాలా ఆక్రమణల తొలగింపు సాధ్యమైందన్నారు.

వారి వెంట బీఆర్ఎస్ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎం. హనుమంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నరసింహ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

దారి మూసివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట, మార్చి 8 : మెట్టుగూడ– చిలకలగూడ రహదారిపై ఆర్‌యూబీ పనులు జరుగుతున్నందున ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్లాలని మెట్టుగూడ కార్పొరేటర్ సునీత విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు జరుగుతున్నందున దారిని మూసి వేశారని పేర్కొన్నారు. శనివారం ఆ ప్రాంతాన్నికార్పొరేటర్ పరిశీలించారు. మరో నాలుగు నెలలు వరకు పనులు జరగనున్న నేపథ్యంలో ప్రజలు వేరే మార్గం నుంచి రాకపోకలు సాగించి సహకరించాలని కోరారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

హిమాయత్‌నగర్, మార్చి 8: రాష్ట్రంలో కార్మికవర్గానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని చెప్పి విస్మరించిందన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు పూర్తిస్థాయిల్లో పనిచేయక పోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే కేంద్రం పాలన చేస్తుందే తప్ప కార్మికులకు ఎలాంటి మేలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి నర్సింహ, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌పావని, యేసురత్నం పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 1196/2014

Between:
Tenneti Suryanarayana, S/o. Kameswara Rao @ T.V.B. Krishna Muthy ...Plaintiff
And
Leela Raghava Rao and 6 others ...Defendants

SUMMONS

To
Defendant No. 3:
G.Rajeswari, W/o. Narasimha Somayajulu, Aged 77 years, R/o. 1st Floor, Nagilla Apartments, Syamlal, Begumpet, Hydeerabad-500 016.
Defendant No. 4:
G.Srirama Krishna, S/o. Narasimha Somayajulu, Aged about 53 years, R/o. 1st Floor, Nagilla Apartments, Syamlal, Begumpet, Hydeerabad-500 016.
Defendant No. 5:
G. Krishnaveni, D/o. Narasimha Somayajulu, Aged 54 years, R/o. 1st Floor, Nagilla Apartments, Syamlal, Begumpet, Hyderabad-500 016.
Defendant No. 6:
G.Sujatha, D/o. Narasimha Somayajulu, Major, R/o. 1st Floor, Nagilla Apartments, Syamlal, Begumpet, Hydeerabad-500 016.
Defendant No. 7:
G.Janakiram, S/o. Narasimha Somayajulu, Major, R/o. 1st Floor, Nagilla Apartments, Syamlal, Begumpet, Hydeerabad-500 016.

Please take summons that the above O.S. stands posted to Date 26-03-2025 for your appearance, you should appear in person or through an Advocate at 10.30 AM on the above said date in the above said Honourable Court. If you fail to appear on the said date, the above O.S. will be decided in your absence and set expert.

Sd/- A.V.V.E. RADHA KRISHNA,
Smt. S.SASIKALA, A.VAMSI KRISHNA,
Advocates
D.No. 47-7-40, 4th Lane,
Dwarakanagar, Visakhapatnam.
Visakhapatnam